# జలప్రదాయిని నృసింహసాగర్

- సస్యశ్యామలం కానున్న యాదాద్రి భువనగిరి, నల్లగొండ జిల్లాలు
- బస్వాపూర్‌తో 1,65,500 ఎకరాలకు కాళేశ్వరం జలాలు
- 11.39టీఎంసీల సామర్థ్యంతో ప్రాజెక్ట్ నిర్మాణం
- 98శాతం రిజర్వాయర్ పనులు పూర్తి
- తుది దశకు నిర్వాసితులకు పరిహారం చెల్లింపులు
- పర్యాటక ప్రాంతంగా విలసిల్లనున్న నృసింహ సాగర్
- త్వరలోనే సాగు నీరందించేందుకు ప్రణాళికలు

యాదాద్రి భువనగిరి, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ) : కాళేశ్వరం ప్రాజెక్ట్ 16వ ప్యాకేజీలో భాగంగా 11.39 టీఎంసీల సామర్థ్యంతో జిల్లాలో బస్వాపూర్ ప్రాజెక్ట్‌ను చేపట్టారు. దీని కోసం ప్రభుత్వం రూ.1652.26 కోట్లు కేటాయించింది. ఇప్పటి వరకు 1557.69కోట్ల పనులు పూర్తయ్యాయి. మొత్తం జలాశయం, ఎగువ, దిగువ కాల్వలు నిర్మించేందుకు 5,891 ఎకరాల భూసేకరణ చేపట్టారు. మొత్తం 50.530 కిలో మీటర్ల ప్రధాన కాల్వలో దిగువ కాల్వ 49.883 కిలో మీటర్లు ఉంది. తుర్కపల్లి మండలంలోని ముల్కలపల్లిలో 36.609 కిలో మీటర్ల వద్ద కాళేశ్వరం నృసింహసాగర్ ప్రాజెక్ట్ ప్రారంభమవుతుంది. బస్వాపూర్‌లోని నీటిని దిగువ భాగానికి మళ్లించేందుకు ప్రధాన కాల్వతోపాటు ఆయా ప్రాంతాలకు డిస్ట్రిబ్యూటర్, మైనర్, సబ్ మైనర్ కాల్వలను నిర్మిస్తున్నారు. మొత్తం 13 డిస్ట్రిబ్యూటర్ కాల్వలను ఏర్పాటు చేయనున్నారు. ప్రతి డిస్ట్రిబ్యూటర్ కెనాల్‌కు ఆయా ప్రాంతాలకు సాగు నీరు అందేలా మైనర్లు, సబ్ మైనర్లు, క్రాస్ రెగ్యులేటర్ల నిర్మాణం చేపట్టారు.

### ప్యాకేజీ చెల్లింపులు పూర్తి..

బస్వాపూర్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ చెల్లింపులు పూర్తయ్యాయి. భువనగిరి మండలంలోని బీఎన్ తిమ్మాపూర్, యాదగిరిగుట్ట మండలంలోని లప్పానాయక్ తండాకు ప్యాకేజీ పూర్తయ్యింది. ఈ ప్యాకేజీలో భాగంగా ఒక్కో కుటుంబానికి రూ. 7.60లక్షలను ప్రభుత్వం అందించింది. ఇంట్లో మేజర్ పిల్లలు ఉన్నా.. వారికి కూడా ప్యాకేజీ వర్తింపజేసింది. బీఎన్ తిమ్మాపూర్‌లో మొదటి విడుతలో రూ.50కోట్లతో 655 మందికి, రెండో విడుతలో 401మందికి రూ.33కోట్లను వారి ఖాతాల్లో జమ చేసింది. పునరావాసం కింద ఇళ్ల స్థలాలను ఇచ్చేందుకు భువనగిరి మండల పరిధిలోని హుస్నాబాద్‌లో సర్వే నంబర్ 107లో 1,056మందికి ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఒక్కో కుటుంబానికి 200 గజాలు ఇచ్చారు. ఇంకా ఇంటి నష్టపరిహారం చెల్లింపులు చేయాల్సి ఉంది. ఎన్నికల తర్వాత చెల్లించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

### 1,65,500 ఎకరాలకు సాగు నీరు..

బస్వాపూర్‌తో యాద్రాద్రిభువనగిరి జిల్లాలోని మండలాలతో పాటు, నల్లగొండ జిల్లాల్లోని పలు మండలాలు సస్యశ్యామలంగా మారనున్నాయి. సాగునీటితోపాటు తాగునీరు కూడా అందనుంది. ఆలేరు, భువనగిరి నియోజవర్గాలతోపాటు మోత్కూరు, నల్లగొండ జిల్లాలోని రామన్నపేట, చిట్యాల, చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం మండలాలకు సాగునీరు అందనుంది. మొత్తం 1,65,500 ఎకరాల ఆయకట్టుకు అందనుండగా, యాదాద్రి భువనగిరి జిల్లాలో 1,63,175 ఎకరాలు, నల్లగొండ జిల్లాలో 2,325 ఎకరాలు సస్యశ్యామలం కానున్నాయి. అంతేగాకుండా మరో హైలెవల్ మెయిన్ కెనాల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. బస్వాపూర్ జలాశయం 13.7 కిలో మీటర్ చెరువు కట్ట వద్ద నిర్మించిన అలుగు నుంచి హెచ్‌ఎల్‌ఎంసీ నిర్మించనున్నారు. దీని ద్వారా భువనగిరి మండలంలో మరో 22,500 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించనున్నారు.

### పర్యాటక ప్రాంతంగా నృసింహసాగర్..

లక్షల ఎకరాలను గోదావరి నీళ్లతో సస్యశ్యామలం చేయనున్న నృసింహ రిజర్వాయర్ ప్రాంతం పర్యాటకంగా అలరించనుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో పరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఇక్కడ బోటింగ్, పార్కులు, మ్యూజికల్ ఫౌంటేన్లు ఏర్పాటు చేయనున్నారు. యాదగిరిగుట్ట దర్శనార్థం వచ్చే భక్తులకు కనువిందు చేయనుంది. సినిమా షూటింగ్‌లు, డెస్టినీ మ్యారెజ్‌లకు కేరాఫ్‌గా మారనుంది. రాయగిరి మినీ చెరువు వద్ద ఏర్పాటైన మినీ శిల్పారామం, యాదరుషి పేరుతో మెడిటేషన్ సెంటర్ ఏర్పాటుతో ఈ ప్రాంతం కొత్త శోభను సంతరించుకోనుంది.

### ఇప్పటికే జిల్లాను తాకిన కాళేశ్వరం జలాలు..

కాళేశ్వరం జిల్లాలు ఇప్పటికే జిల్లాను తాకాయి. కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ నుంచి కాళేశ్వరం తొలి ఫలాలను జిలాలోని ఆలేరు నియోజకవర్గానికి అందాయి. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి పాదాలకు చెంతకు చేరాయి. తుర్కపల్లి, బొమ్మల రామారం మండలాలకు గోదావరి జలాలు అందుతున్నాయి. అదే విధంగా దేవాదుల ఎత్తిపోతల పథకంలో భాగంగా నవాబ్‌పేట రిజర్వాయర్ నుంచి గుండాల మండలంలో కాళేశ్వరం జలాలు పారుతున్నాయి. దీంతో ఆయా మండలాల్లో పంటలు సస్యశ్యామలమయ్యాయి. ఎవుసానికి జీవం పోసిన గోదావరి జలాలతో 3 మండలాల రైతులు సంతోషంగా ఉన్నారు.

## 21లోపు ఓటరు స్లిప్‌లు పంపిణీ చేయాలి

- కలెక్టర్ హనుమంతు కే జెండగే

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 15 : 21వ తేదీ లోపు ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్‌లు పంపిణీ పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే జెండగే రిటర్నింగ్ అధికారులకు సూచించారు. బుధవారం నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో ఓటరు స్లిప్స్ పంపిణీ, వెబ్ కాస్టింగ్, సి-విజిల్ అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్‌లను ఇంటింటికీ వెళ్లి ప్రతి వ్యక్తికి అందేలా చర్యలు తీసుకోవాలని, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై ఏ రోజు ఎక్కడ ఎలా స్లిప్స్ పంపిణీ చేసేది వివరాల షెడ్యూల్‌ను వారికి తెలుపాలని సూచించారు. స్లిప్స్‌తో పాటు ప్రతి ఇంటికీ ఓటరు గైడ్ అందించాలని, అలాగే ప్రతి ఓటరుకు సీ-విజిల్ యాప్‌పై అవగాహన కలిగించే కరపత్రం అందించాలని సూచించారు. స్లిప్స్ పంపిణీపై ప్రతి రోజూ పంపిణీ చేసిన వివరాలను పోలింగ్ స్టేషన్, నియోజకవర్గం వారీగా నివేదికలు సమర్పించాలని తెలిపారు. పంపిణీ కాని స్లిప్స్, సంబంధిత రశీదులు రిటర్నింగ్ అధికారికి అందజేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్‌రావు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పైళ్ల గెలుపు కోసం కృషి చేయాలి

- బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి


బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

వలిగొండ, నవంబర్ 15 : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పహిల్వాన్‌పూర్‌లో పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి ఓటు అభ్యర్థించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ తుమ్మల వెంకట్‌రెడ్డి, ఎలిమినేటి జంగారెడ్డి, వనగంటి రామహరి పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌కు టీఎమ్మార్పీఎస్ మద్దతు


ఆత్మకూరు(ఎం)లో మాట్లాడుతున్న టీఎమ్మార్పీఎస్ రమేశ్

ఆత్మకూరు(ఎం), నవంబర్ 15 : అసెంబ్లీ ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గంలో టీఎమ్మార్పీఎస్ మద్దతు బీఆర్‌ఎస్‌కే ఉంటుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కూరెళ్ల రమేశ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి రంగపురం స్వామి, అధికార ప్రతినిధి బూషి మహేశ్, నియోజకవర్గ ఇన్‌చార్జి రమేశ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బైరపాక నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఎంఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ పాల్గొన్నారు.


గుండాల : అంబాలలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఖలీల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి



తుర్కపల్లి : జేతిరాంతండాలో ప్రచారంలో పాల్గొన్న జడ్పీ వైస్‌చైర్మన్ బీకునాయక్


ఆలేరు రూరల్ : రాఘవాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు సంతోష్

## బీఆర్‌ఎస్ ప్రచార జోరు

బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలని బుధవారం బీఆర్‌ఎస్ నాయకులు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు.


మోటకొండూర్ : చాడలో ప్రచారం నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి కుమార్తెలు అంజలి, హర్షిత


బొమ్మలరామారం : రాంలింగంపల్లిలో ఇంటాంటి ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎంపీపీ తిరుపతిరెడ్డి


రాజాపేటలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ మండల సెక్రటరీ జనరల్ భాస్కర్‌గౌడ్


ఆత్మకూరు(ఎం)లో కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ మహిళ నాయకులు


గుండాల : గంగాపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అల్లుడు అక్షయ్‌రెడ్డి

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

- అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

ఆలేరు రూరల్, నవంబర్ 15 : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని కొలనుపాకలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఆయన వెంట పీఏసీఎస్ సీఈఓ వెంకట్‌రెడ్డి ఉన్నారు.


**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **WARANGAL-IV Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **BONTHA SARITHA, W/O. BONTHA SRINU** Resident of H.No. 19-9-430, Nagendra Nagar, Warangal-506002, by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 07 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

All that the part and parcel of the Plot bearing No. 961, in Survey No's. 73, 73/E, 74/అ, 75, 75/ఈ, 76, 76/అ, 77 and 77/ఆ/2, admeasuring an extent of 125 Sq.Yards or 104.51 Sq.Meters, situated at "SURABHI HIGHST PHASE-I", SAIDAPUR Village, Yadagirigutta Mandal, Yadadri Bhongir District, Under the Jurisdiction of Registration Sub District Yadagirigutta, and Registration District Nalgonda Gram Panchayath Saidapur M.P. Yadagirigutta-Z.P. Yadadri Bhongir.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117